సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

శుక్రవారం
3 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




# గంజాయి మత్తులో...
# గలీజు పనులు..!

వినుకొండ గంజాయి మత్తులో ఊగుతోంది. వినుకొండ పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో ఒక యువకుడు గంజాయి సేవించి అసభ్యకరంగా ప్రవర్తించాడు. అడ్డు వచ్చిన వాళ్లను కర్రలతో దాడికి దిగాడు.. కత్తితో దాడి చేసి గాయపరిచి పారిపోయాయి..

- వినుకొండ మేజర్ న్యూస్

## వినుకొండ యువకుడు హల్ చల్

వినుకొండలో గంజాయి బ్యాచ్ హల్చల్ చేసింది ఎక్కడో కాదు ఏకంగా వినుకొండ నడిబొడ్డున బస్టాండ్ ఏరియా సెంటర్ నందు ఒక యువకుడు గంజాయి తాగి ఆ మత్తులో రోడ్లమీద వాళ్లతోటి అసభ్యంగా ప్రవర్తిస్తూ అడ్డొచ్చిన వాళ్లను కర్రలతో రాళ్లతో ఎగబడి ఎదుటివాళ్ళను కత్తితో దాడి చేసి గాయపరిచాడు పారిపోయాడు ఇదంతా చూస్తూ ఉన్నా బస్టాండు దగ్గర ప్రజలు భయాందోళనలకు గురవటమే కాకుండా ఇలా జరుగుతున్న ఎవరూ బాధ్యత ఎందుకు వహించట్లేదు అని అడగటమే కాకుండా ఈ టైం లో వేరే ప్రాంతాలకు వెళ్లడానికి వేరువేరు ఊర్ల నుంచి ప్రజలు వస్తూ ఉంటారు వాళ్లలో మహిళలు కూడా ఉంటారు కదా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అక్కడ ప్రజలు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని గత ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు ఇక్కడ ఎక్కువగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చాలా వరకు అరికట్టినప్పటికీ మళ్లీ ఇలాంటి సంఘటనలు ఈమధ్య కాలంలోనే వెలుగులోకి వస్తున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ఇప్పటికైనా పోలీసు వారు ఆ ప్రాంతంలో ఒక కానిస్టేబుల్ ఉంచాలని బస్టాండ్ ఆవరణలో కానీ బస్టాండ్ దగ్గరలో కానీ ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా చూడాలని తెలియజేస్తున్నారు

# క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

## సీఎం చంద్రబాబు వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**


రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.




# ట్రాఫిక్ మళ్లింపుపై దృష్టి పెట్టండి

## అధికారులు ఆదేశించిన కలెక్టర్





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నగరంలో శంకర్ విలాస్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రహదారులకు ట్రాఫిక్ మళ్ళింపుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులతో కలసి శంకర్ విలాస్ వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణం సమయంలో నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు మార్గాలపై నగరపాలక సంస్థ, పోలీస్, రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. శంకర్ విలాస్ రైల్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళింపు రహదారులను మ్యాప్ ల ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి కి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు వివరించారు. ప్రాథమిక ప్లానింగ్ ప్రకారం అమరావతి రోడ్డు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు ఇన్నర్ రోడ్డు మీదగా బస్టాండ్ వైపుకు, లైట్ మోటర్ వాహనాలు పొట్టి శ్రీరాముల నగర్ జంక్షన్ నుంచి మూడు వంతెనల వైపుకు, లక్ష్మీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు లాడ్జి సెంటరు నుంచి కంకరగుంట ఆర్వోబీ వైపుకు, పాఠశాల బస్సులు, ఇతర అత్యవసర భారీ వాహనాలు కంకరగుంట ఓవర్ బ్రిడ్జ్ మీద నుంచి గుజ్జనగుండ్ల వైపుకు మళ్ళించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద నూతనంగా నిర్మించే రైల్ ఓవర్ బ్రిడ్జ్ ఎలైన్మెంట్ డిజైన్లు ఫైనల్ అయినందున నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళించేందుకు నిర్దేశించిన రహదారుల విస్తరణ, అభివృద్ధికి మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ మళ్ళింపు చేసే ప్రత్యమ్నాయ రహదారులలో అక్రమణలు తొలగించటంతో పాటు, వాహనాలు పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాత బ్రిడ్జ్ కూల్చివేసిన వెంటనే రహదారి విస్తరణ చేసిన ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మూసివేసిన బ్రాడీపేట 14వ అడ్డరోడ్డు రైల్వే గేటును తిరిగి ఓపెన్ చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని రైల్వే అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి , ట్రాపిక్ డీఎస్పీలు సీతారామయ్య, రమేష్, డివిజనల్ రైల్వే అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజరు ముఖేష్ సింగ్, ఆర్ అండ్ బీ ఈఈ విశ్వనాథ రెడ్డి, నగరపాలక సంస్థ సిటిప్లానర్ రాంబాబు, సీఐలు అశోక్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన మాజీ సిఎస్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ గురువారం ఆయన గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నీరబ్ కుమార్ ప్రసాద్ కి జ్ఞాపిక అందించి సత్కరించారు.



## పల్నాడు జిల్లాలోని పిడిఎస్ బియ్యం, రెవెన్యూ సదస్సులు, పై జెసి వీడియో కాన్ఫరెన్స్

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో






పల్నాడు జిల్లాలోని కలెక్టరేట్ ఎస్. ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పిడిఎస్ బియ్యం పంపిణీ, రెవెన్యూ సదస్సులు,రీ–సర్వేవిధానం పై, ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు అనే అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అన్ని మండలాల్లో తప్పనిసరిగా చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యాన్ని పి డి ఎస్ యు వాహనంలో పంపిణీ చేయాలని, అలాగే బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు అన్నింటిని సక్రమంగా పంపిణీ చేయాలని ఈనెల ఒకటో తారీకు మొదలుకొని పదో తారీకు లోపు అనుచోట్ల పంపిణీ చేయాలన్నారు. జిల్లాలోని మండలాల్లో ఉద్దేశించిన తప్పనిసరిగా రీ–సర్వే సక్రమం గా చేయాలని, ఎక్కడ అవాంతరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కోరారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి, అవి రీ ఓపెన్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని కోరారు, వీటిలో సమస్యలు తలెత్తితే సంబంధిత తహాశీల్దార్లు, ఆర్డీవోల ద్వారా సమస్యలు పరిష్క రించాలని సూచించారు. ఈ సమావేశంలో డీ.ఎస్.ఓ, ఏ.డి సర్వేయర్, నరసరావు పేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీవోలు, పల్నాడు జిల్లాలోని 28 మండలాల తహాశీల్దార్లు, మరియు కమాండ్ కంట్రోల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబు అధికార నివాసంగా కరకట్ట భవనం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో ఉండవల్లిలో కృష్ణానది కరకట్టపై ఉన్న నివాసాన్ని సీఎం చంద్రబాబు అధికార నివాసంగా ప్రభుత్వం ప్రకటించింది. 2024 జూన్ 12 నుంచి సీఎం అధికారిక నివాసంగా గుర్తిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. లింగమనేని రమేశ్ ఆ ఇంటికి టైటిల్దారుగా ఉన్నప్పటికీ చంద్రబాబు ఆ నివాసంలో కొన్నేళ్లుగా నివసిస్తున్నారు. ప్రతిపక్ష నేతగా, సీఎం హోదాలోనూ అదే నివాసంలో చంద్రబాబు ఉంటున్నారు.

## కబ్జాకి గురవుతున్న కత్వ చెరువు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ కబ్జా దారుల చేతుల్లో రోజు రోజుకు కుదించిపోతున్న కత్వచెరువు ప్రభుత్వలెక్కలప్రకారం కత్వచెరువు అక్షరాలా 70 ఎకరాలు ఈ రోజు చుస్తే 50 ఎకరాలు కూడా లేనట్టు కనిపిస్తుంది తాజాగా ఎంఐఎం పార్టీ గా సమాచారా హక్కు చట్టం ద్వారా కత్వ చెరువు విస్తీర్ణం అడగగా ప్రభుత్వం ఇచ్చిన సమాచారం 70 ఎకరాలు కత్వ చెరువుని కబ్జాదారుల కబంద హస్తలనుంచి కాపడి చెరువు నీ శుభ్రం చేసి పర్యాటక కేంద్రంగా చేయాలని స్థానిక జిల్లా కలెక్టర్ గారికి ఎన్నో సార్లు విన్నీవించారు. తాజా గా ఈ రోజు కొంతమంది కబ్జాదారులు దాదాపుగా 30 సెంట్లస్థలాన్ని ప్రోక్లైన్ పెట్టి చదును చేస్తూ కబ్జాకు ఒడిగట్టడం దారుణంమని మౌలాలి అన్నారు. పలానాడు జిల్లా అయ్యాక కలెక్టర్ గారి పరిపాలన వచ్చాక కూడా ప్రభుత్వస్థలాలు చెరువులు కబ్జాకు గురవ్వడం చూస్తుంటే ప్రజలు విస్మయానికి గురువుతున్నారనీ, ఇప్పటికైనా కబ్జాకు పాల్పడుతున్న వారి పై కఠినమైన చర్యలు తీసుకొని కత్వ చెరువు లో ఉన్నటువంటి అక్రమకట్టడాలు కూల్చి చెరువు చుట్టూఫెన్సింగ్ వేసి కత్వ చెరువునీ కాపాడాలని మౌలాలి కోర్యారు

# మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను గురువారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి చొరవతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2 కోట్ల నిధులతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది. మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు. వారంలో మూడు

- **కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు**
- **ప్రతి మండలంలో మూడు రోజులపాటు సేవలు అందించనున్న మొబైల్ వ్యాన్**
- **మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి చొరవతో వాహనం ఏర్పాటు**

రోజులపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మొమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన భెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీ వల్లభనేని బాలశౌరి ని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గ అభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార రాజా, కాగిత కృష్ణప్రసాద్, వెనిగెండ్ల రాము, బోడే ప్రసాద్ యార్లగడ్డ వెంకట్రావు గారు, కృష్ణా జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ , రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం ఆటంకం కారాదన్నదే “స్ఫూర్తి” లక్ష్యం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మానవ జీవితంలో ప్రతి ఒక్కరి ఉన్నతికీ చదువే ప్రామాణికమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అంతటి విలువైన చదువుకు పేదరికం ఆటంకం కారాదన్న సదుద్దేశంతో స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆలంబనగా నిలుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నూతన సంవత్సరంలో మొదటి కార్యక్రమంగా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అరండల్‌పేటలోని బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొని స్వయంగా విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దీనికి ముందుగా ఆయన విద్యార్థినులతో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చదువు యొక్క ఆవశ్యకతను గుర్తు చేశారు. వసతి గృహంలో ఎదురౌతున్న ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు.



ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్ఫూర్తి ఫౌండేషన్ దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, పేదరికంలో పుట్టడం ఎవరి తప్పు కాదు కానీ పేదరికంలోనే మరణించడం మాత్రం ఖచ్చితంగా వారి తప్పే అవుతుందన్న పెద్దల మాటలు అక్షర సత్యాలని తెలిపారు. కేవలం విద్య ద్వారానే పేదల జీవితాల్లో సమూలమైన మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. పేదరికం నుంచి బయటపడేందుకు గల ఏకైక మార్గంగా విద్య యొక్క ఆవశ్యకతను గుర్తెరిగి ముందుకు సాగాలని విద్యార్థి లోకానికి ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో తొలి కార్యక్ర మంగా అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని.. ఇది ఆరంభం మాత్రమేనని.. లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కోఆప్షన్ మెంబర్ ఆలా సాంబశివరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), పాపతోటి అంబేద్కర్, షేక్ రోషన్, అచ్చాల వెంకట రెడ్డి, గురవయ్య, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, యువజన విభాగం రాష్ట్ర నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, మంత్రి మహానంది, కొత్తపేట సతీష్, మద్దుల రాజా యాదవ్, చల్లా కోటి, వెంకట రమణ, సుబ్బరాజు, ఆటో యూనియన్ కొండలు, మేకల నాగేష్, ప్రసన్న, ఆలా కిరణ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, దాసు, రెడ్డి కోటేశ్వరరావు, ఆటో శ్రీను, నీలి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పింఛన్లు, సదరన్ సర్టిఫికెట్లపై కాన్ఫరెన్స్ నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల సదరన్ సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్ల సదరన్ సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్ పై వైద్యారోగ్య శాఖ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు నిర్వర్తించిన విధులు, వెరిఫికేషన్ వివరాలు నమోదు చేసే విధానాన్ని వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించి, జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి



జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులతో మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కేటగిరిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల సదరన్ సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డీఆర్డీఏ, వైద్యారోగ్య శాఖ, మున్సిపల్, పంచాయితీ, గ్రామ వార్డు సచివాలయ శాఖల అధికారులు సమన్వయంతో వైద్యాధికారులతో కలిపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. తొలి విడతలో మంచానికే పరిమితమైన విభిన్నప్రతిభావంతులు (85 శాతం వైకల్యం) సదరన్ సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్ ను డోర్ టూ డోర్ వెళ్ళి ప్రత్యేక బృందాలు పరిశీలించేలా రూట్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ జ్యోతిబసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ , డీపీఓ సాయికుమార్, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమణ యశస్వి, డా. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ జిల్లా కో ఆర్డినేటర్ డా. సిహెచ్ విజయ ప్రకాష్, డీసీహెచ్ఎస్ డా.ఎం మజీద బి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయ కో ఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగాలు కోల్పోయి రోడ్డునపడ్డ వందలాది వైద్య ఉద్యోగుల కోసం..

- పవన్ సార్! ఒక్కసారి మిమ్మల్ని కలిసే అవకాశం కల్పించరూ!!
- ఏ.పీ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘు నేత జీ.వీ.వీ.ప్రసాద్ వేడుకోలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైద్య ఆరోగ్య శాఖలో తొలగించిన ఆరోగ్యసహాయకుల ఉద్యోగాల సాధన కోసం ఒక్కసారి మిమ్మల్ని కలిసే అవకాశం కల్పించాలని జనసేన అధినేత, డిప్యుటీ సీ.ఎం కొణిదల పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ అభ్యర్థించారు. గురువారం నాడాయన పత్రికల వారితో మాట్లాడుతూ, ఇది అందరి ఆరోగ్యాలను కాపాడే వైద్య ఆరోగ్య శాఖలోని వందలాది మంది ఆరోగ్యసహాయకుల కుటుంబాల ధీనగాధ అన్నారు. తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో 920 మంది హెల్త్ అసిస్టెంట్లను రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా తొలగించడం జరిగిందని, అయితే, మెరిట్ ద్వారా తిరిగి ఈ ఉద్యోగాల పునర్నియామకం చేపట్టాలని అదే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రసాద్ కోరారు.

**కూటమి ప్రభుత్వంపై నమ్మకం వున్నా..**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు పైనా, కూటమి ప్రభుత్వం పైనా తమకు నమ్మకం, విశ్వాసం వున్నా జరుగుతున్నా జాప్యంతో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని ప్రసాద్ వివరించారు. ఉద్యోగాలు కోల్పోయిన తీవ్ర వత్తిడితో ఇప్పటికే నలుగురు బలైపోయారని, మరింత మంది బలి కాక ముందే అధికారులు, ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇది జరగాలంటే ఉద్యోగులకు అన్యాయం జరిగితే తక్షణమే స్పందించే పవన్ కళ్యాణ్ వంటి నాయకుడు రంగంలోకి దిగాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. హైకోర్టు చెప్పినట్టుగానే మెరిట్ ఆధారంగానే పునర్నియామకం చేసే ప్రక్రియలో చిరుద్యోగులైన ఆరోగ్యసహాయకులెవ్వరూ అన్యాయం కాకుండా ప్రస్తుతం పనిచేస్తున్న అందరికీ న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ నిర్ణయం మానవత్వంతో జరగాలని ప్రసాద్ వేడుకున్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యుటీ సీ.ఎం గా పవన్ ప్రత్యేకించి సమావేశమై కీలక నిర్ణయం తీసుకుని కూటమి ప్రభుత్వం 'మంచి ప్రభుత్వమే కానీ.. ముంచే ప్రభుత్వం కాదని' నిరూపించాలన్నారు. ఇందుకు సంబందించిన అన్ని విషయాలనూ సమగ్రంగా చర్చించేందుకే పవన్ సార్ ని కలిసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకుడు జీ.వీ.వీ.ప్రసాద్ అభ్యర్థించారు.

# తల్లికి వందనం.. రైతు భరోసా అమలుకు ముహూర్తం నిర్ణయం

**కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంక్షేమ పథకాల అమలు పైన స్పష్టత ఇచ్చారు. అమరావతిలో నిర్మాణ పనులతో సహా రాష్ట్రంలో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. అదే విధంగా మున్సిపల్ తో సహా పలు చట్ట సవరణలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ నెల 8న విశాఖ లో జరిగే ప్రధాని పర్యటన పైన మంత్రులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేసారు. డీఎస్సీ నియామక ప్రక్రియ పైన చర్చ జరిగింది.

**సంక్షేమ పథకాల అమలు**

ఏపీ మంత్రివర్గ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాల అమలు పైన చర్చ జరిగింది. వచ్చే విద్య సంవత్సరం లోపు తల్లికి వందనం అమలు చేయాలని.. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆర్థిక – విద్య శాఖను కేబినెట్ ఆదేశించింది. అదే విధంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు పైనా చర్చ జరిగింది. వచ్చే నెలలో కేంద్రం పీఎం కిసాన్ నిధులు విడుదల తరువాత వెంటనే అన్నదాత సుఖీభవ నిధులు విడుదల అయ్యేలా కార్యాచరణ సిద్దం చేయాలని చంద్రబాబు సూచించారు.

**కీలక ప్రాజెక్టులకు ఆమోదం**

రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరుతెన్నుల తో పాటుగా ఆర్ధికంగా ఎదురవుతున్న సమస్యల పైన చర్చ జరిగింది. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ, ఫైనాన్స్, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రులతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించారు. ఈ భేటీలో 14 కీలక అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో రూ.2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదిం చింది. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు, భవనాలు, లేఔట్ల అనుమతుల ను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

**ఆర్థిక పరిస్థితుల పై పవన్ ఆరా..**

తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు పెంపు ప్రతిపాదనకు కేబినెట్ అంగీకరించింది. పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి ఇచ్చింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 2,63,411 మందికి ఉద్యోగాలు కల్పించే అంశంపై చర్చించారు. రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రధాని రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులకు సీఎం చెప్పినట్లు తెలుస్తోంది. పలు పరిశ్రమలకు భూ కేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన పవన్ ప్రత్యేకంగా ఆరా తీసారు. ఆర్థిక శాఖ ప్రస్తుత పరిస్థితుల పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది.

# భారత్‌ను ప్రగతి వైపు నడిపిన మన్మోహన్ సింగ్ : ఎలమంచిలి శివాజీ వెల్లడి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారతదేశ గతి ని ప్రగతి వైపు మరల్చిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ అన్నారు. గుంటూరు నగరంలోని భారతీయ విద్యా భవన్ నందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ సభకు హాజరైన ఆయన మాట్లాడుతూ సరళీకృతమైన ఆర్థిక విధానాలతో, ప్రపంచీకరణ సూత్రం లను పాటిస్తూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న భారతదేశాన్ని అభివృద్ధి వైపు పరుగులెత్తించిన పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రపంచంలోనే అరుదైన రాజకీయవేత్తగా నిలిచారని ఆయన అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు అనేక పార్లమెంటరీ ఫైనాన్స్ స్థాయి కమిటీలలో సభ్యునిగా మన్మోహన్ సింగ్ గారితో అనేక సందర్భాలలో కలిసి పనిచేసే అదృష్టం దక్కిందని ఆయన పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రి గా నిస్వార్థంగా దేశం కోసం పని చేసి భారతదేశాన్ని ప్రపంచంలో ఐదో శక్తి వంత దేశంగా రూపుదిద్దారని ఆయన తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో పేదలకు పని కల్పించి, పేదరికాన్ని పారద్రోలెందుకు కృషి చేశారని, దేశ ప్రజలకు సంపూర్ణ విద్యా హక్కుని కల్పించి ప్రజలను చైతన్య పరిచారని, సమాచార చట్టం హక్కు ద్వారా సామాన్యులకు చేరువయ్యారని, ఆర్థిక సంస్కరణలతో దేశం లో అభివృద్ధి బాటలు పరిచారని, ఆయన ప్రధానమంత్రి గా చేసిన ప్రపంచీకరణ విధానాలతో నేడు భారతదేశ ప్రజలందరూ అభివృద్ధి ఫలాలను ఆస్వాదిస్తున్నారని, పీవీ నరసింహారావు గారు ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ కి పూర్తి స్వేచ్ఛనిచ్చి ఆర్థిక సంస్కరణలను కఠినంగా అమలు చేసే విధంగా సహకరించారని వడ్లమాని రవి తెలిపారు. భారతీయ విద్యా భవన్ కార్యదర్శి పి. రామచంద్ర రాజు మాట్లాడుతూ ప్రస్తుత భారత దేశ రాజకీయాలలో మన్మోహన్ సింగ్ లాంటి వారు లేరని, వారి ఆలోచనలు, వారి విధానాలు ఎల్లప్పుడూ దేశ ప్రగతి కై పరితపించాయని, దేశ ప్రజలు, విద్యార్థులు మన్మోహన్ సింగ్ గారి బాటలో నడిచి ఆదర్శనీలుగా ఉండాలని ఆయన కోరారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షు లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో రాజకీయ నాయకులు అవినీతి కూపంలో కూరుకుపోయి, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, దేశ ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు నిస్వార్థంగా, నిరాడంబరంగా జీవించి అందరికీ ఆదర్శనీయంగా నిలిచారని, వారి శేష జీవితం భారతదేశ అభివృద్ధి కోసం తపించారని లక్ష్మణ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాయకులు గజల్ శ్రీనివాస్, సాహితి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్. ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా చైర్మన్ వై. డి. రామారావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వారు పుష్పాంజలి ఘటించారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం గుంటూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సమస్యల పై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం పలు మీడియా, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నూతన సంవత్సర క్యాలెండరును ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాను గెలిచినప్పటి నుండి పారిశుధ్యం, మంచినీటి సరఫరా మీద దృష్టి సారించానని, వాటి లక్ష్యాన్ని అధిగమించే విధంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కోట్లాది రూపాయలతో సిసి రోడ్లు,కాలువలను నిర్మిస్తున్నామని మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాని. గుంటూరు నగర ప్రజల చిరకాల కోరిక అయిన శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మధవి పేర్కొన్నారు.ఈ నూతన సంవత్సరములో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేయబోతున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## రీజనల్ స్పోర్ట్స్ మీట్‌లో సెయింట్ మేరీస్ ప్రతిభ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గత ఏడాది డిసెంబరు నెలలో గవర్నమెంట్ ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన డిప్లమా రీజనల్ స్పోర్ట్స్ మీట్ నందు బుడంపాడు లోని సెయింట్ మేరీస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ పాలిటెక్నిక్ విద్యార్థినిలు పలు పోటీలలో గెలుపొంది రీజనల్ చాంపియన్స్ గా నిలిచారు. డిప్లమో మొదటి సంవత్సరం ఏఐఎంఎల్ విద్యార్థిని ఏ. గౌతమి 100 మీ. పరుగు పందెంలో ప్రథమ బహుమతి, 400 మీ. పరుగు పందెంలో జి. రమ్య ప్రథమ బహుమతి, 800 మీ. పరుగు పందెంలో డి. ప్రియాంక రెండవ బహుమతి కైవసం చేసుకున్నారు. లాంగ్ జంప్, డిస్కస్ త్రో లో డి. సంధ్య రెండవ బహుమతి కైవసం చేసుకున్నారు. షటిల్ బ్యాట్మింటన్ డబుల్స్ లో జి. అనిత, పి. తన్మయి మొదటి బహుమతి సాధించి.. జనవరి 28, 29, 30 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న స్టేట్ లెవెల్ మీట్ కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ రెవరెండ్ కెవికె రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, డిప్లమా ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, డిప్లొమా విభాగాధిపతి హారిక, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యం, క్యాంపస్ ఇంచార్జ్ అశోక్, డీన్ అకాడమిక్స్ లత, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శివన్నారాయణ మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర క్రీడా పోటీల్లో గెలుపొంది తదుపరి జరగబోవు జాతీయ పోటీలలో మన రాష్ట్రానికి ప్రతినిధులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## క్యాబినెట్ సమావేశంలో రెవిన్యూ అధికారులకు పై సిఎం సీరియస్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** క్యాబినెట్ సమావేశంలో రెవిన్యూ అధికారులకు పై సియం చంద్రబాబు సీరియస్ అయ్యారు. రెవిన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. ఎప్పుడు పరిష్కారం అవుతాయి, ఎందుకు కావడం లేదు అని ప్రశ్నించారు సీఎం. అయితే త్వరలోనే పరిష్కారం అవుతాయని చెప్పారు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా. మనకు ఓపిక ఉంది.. ప్రజలకు ఓపిక ఉండాలి కదా? ప్రజలు ఎన్ని రోజులు ఎదురు చూస్తారు అని ప్రశ్నించిన సీఎం.. 22%ఎా% భూములు, ఇళ్ళ స్థలాలు వెంటనే ఎందుకు పరిస్కరించలేదు అని ప్రశ్నించారు. ఇక మొత్తం సమస్యలు పరిష్కారం చేసి ఒక రిపోర్ట్ ఇస్తామని చెప్పారు మంత్రి సత్యప్రసాద్.

## కనుల పండుగగా శాంతి కళ్యాణం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల రైలుపేట మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం కనుల పండుగగా శాంతి కళ్యాణం నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతినెలా వచ్చే శ్రావణ నక్షత్రం రోజున తిరుపతిలో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించే విధంగా ప్రతినెలా ఆలయ ప్రాంగణంలో శాంతి కళ్యాణాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామంలోని మహిళలు, భక్తులు ,విశేషంగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు .అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సాకేత్ శర్మ, రామచంద్ర శర్మ ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## సిఎస్ విజయా నంద్‌ను కలిసిన ఎమ్మెల్సీ జంగా

**దాచేపల్లి, మేజర్ న్యూస్**



దాచేపల్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సిఎస్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.విజయానంద్ యాదవ్ ఐఏఎస్ ను తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దృశ్యాలువాతో సన్మానించి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన క్యాలెండర్లు డైరీ ని శ్రీవారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెనాలి సబ్ కలెక్టర్

**తెనాలి, మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజీఈఏ) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెనాలి సబ్ కలెక్టర్ ఉప్పాల సంజనా సిన్హా గురువారం ఆవిష్కరించారు. తెనాలి, దుగ్గిరాల యూనిట్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్యాలెండర్‌లో ప్రభుత్వ సెలవు దినములు, ఐచ్ఛిక సెలవు దినములు రూపొందించడం వలన ఉద్యోగు లందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఉద్యోగు లందరూ స్నేహపూర్వకంగా సోదర భావంతో కలిసిమెలిసి రూపొందించుకొనుట ఎంతో ఆనందదాయకమన్నారు.

కార్యక్రమంలో దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, ఉపాధ్యక్షులు వంకదార సుబ్బారావు, తెనాలి యూనిట్ సహాధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దగ్గుబాటి సుధీర్, సెక్రటరీ కారుమూరు కమలకుమారి, ట్రెజరర్ గైరుబోయిన విజయలక్ష్మి, దుగ్గిరాలయూనిట్ సెక్రటరీ గుంటూరు పూర్ణప్రసాద్, సభ్యులు దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ సభ్యుల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి : ఎంఈఓ -1

**మేజర్ న్యూస్, నకరికల్లు**



గురువారం స్థానిక శ్రీ వంగ వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లకు, ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారి-1 శ్రీ వి యేసు బాబు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు కీలక పాత్రని తెలియజేశారు అనంతరం ఆర్పీలుగా కండ్లకుంట హై స్కూల్ హెచ్ఎం శ్రీ బి వి ఎల్ ఏ వరప్రసాద్ శిక్షణ కార్యక్రమలో ఎస్ ఎం సి సభ్యులు, హెడ్ మాస్టర్స్ చేయవలిసిన బాధ్యతలు గురించి తెలియచేసారు ఆర్పీలు సుకుమారు సుబ్బారావు, ఎస్ఎంసి చైర్మన్లు నుండి కె.మల్లికార్జున రావు, పి.గాంధీ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ బత్తిని మల్లికార్జునరావు, విద్యాకమిటీ చైర్మన్లు షేక్ హసీనా కాసా మల్లికార్జునరావు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువు జీవితం మారుస్తుంది, కానీ వ్యక్తిత్వం ప్రపంచాన్ని మార్చగలదు." - చీఫ్ విప్ జీవి

**నూజెండ్ల మేజర్ న్యూస్**

"మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంటుంది, విద్య ద్వారా మీరు మీ జీవన సాఫల్యాన్ని తీర్చిదిద్దుకోండి." అని విద్యార్థులకి తెలియజేసిన చీఫ్ విప్ జీవి.నూజెండ్ల గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన - చీఫ్ విప్ జీవి ఆంజనేయులు విద్యార్థులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను సమర్థంగా ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని జీవి ఆంజనేయులు కోరారు. టీచర్లు చెప్పిన పాఠాలు, మీ క్రమశిక్షణ, సాధన మీ విజయానికి కీలకమైనవి" అని అన్నారు. మార్కులు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా పెద్దపీట వేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. "పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశాలను అధ్యయనం చేయడం ద్వారా మీ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోండి. యూట్యూబ్ వంటి వనరులను సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తును నిర్మించుకోండి" అని తెలిపారు. అబ్దుల్ కలాం, బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి మహానుభావులను





ఉదాహరిస్తూ, "వీరు తమ జీవితాన్ని కష్టంతో, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేర్చుకున్నారు. అదే విధంగా, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల వంటి వారు తమ నాయకత్వ లక్షణాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. మీరు కూడా ఈ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి" అని అన్నారు. తల్లిదండ్రులు, టీచర్లకూ విద్యార్థులపై ప్రత్యేక బాధ్యత ఉందని జీవి పేర్కొన్నారు. "మీ విజయం కేవలం మార్కులపై ఆధారపడి ఉండకూడదు. సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా మారాలి. ఒక మంచి వ్యక్తి వేల మందికి ఆదర్శం అవుతాడు" అని తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, టీచర్ల కృషిని ప్రశంసిస్తూ, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంపై మరింత దృష్టి సారించాలన్న ఆయన సూచన చేశారు. "మీ కాళ్ల మీద మీరే నిలబడి, ఈ సమాజానికి ఏదో ఒకటి చేయాలని ప్రతిజ్ఞ చేయించారూ. దేశ అభివృద్ధిలో విద్యార్థులు తమ యొక్క పాత్రను గర్వంగా పోషించండి" అని ఉత్సాహపరిచారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**- విద్యార్థులకు స్టడీ మెటీరియర్ పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**

**నూజెండ్ల, మేజర్ న్యూస్ :**
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జీవి ఆంజనేయులు మాట్లాడుతూ చదువు జీవితం మారుస్తుంది కానీ వ్యక్తిత్వం ప్రపంచాన్ని మార్చగలదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంటుందని విద్య ద్వారా మీ జీవన సాఫల్యాన్ని తీర్చిదిద్దుకోవచ్చున్నారు. స్టడీ మెటీరియల్‌ను సమర్థంగా ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు మీ క్రమశిక్షణ మీ విజయానికి కీలకమైన వనిమార్కులు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా పెద్దపీట వేయాలని విద్యార్థులకు సూచించారు. పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశాలను అధ్యయనం చేయడం ద్వారా మీ నాయకత్వ లక్షణాలను పెంపొందించు కుంటూ యూట్యూబ్ వంటి వనరులను సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. అబ్దుల్ కలాం బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ వంటి మహానుభావులను స్మరించుకుంటూ మీరు మీ జీవితాన్ని మార్చుకోవడంలో కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల వంటి వారు తమ నాయకత్వ లక్షణాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారనిమీరు కూడా ఈ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక బాధ్యత ఉందని విద్యార్థుల విజయం కేవలం మార్కులపై ఆధారపడి ఉండకూడదని సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా మారాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి కార్జునరావు, మండల టిడిపి అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి జడ్డాసుబ్బులు రామయ్య, డిసి చైర్మన్ గంగినేని రాఘవ, లగడపాటి వెంకట్రావు, గంగినేని ఆంజనే యులు, హెచ్ఎం వి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.








## పాఠశాల అభివృద్ధికి సహకరించండి - ఎంఈఓ 2 శ్రీధర్



**మాచవరం మేజర్ న్యూస్**
సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి లో అభివృద్ధిలో కావాలని పాఠశాల యాజమాన్య కమిటీ కమిటీ సభ్యులకు ఎంఈఓ 2 డి శ్రీధర్ తెలిపారు. మండల కేంద్రమైన మాచవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు వివిధ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతల నుంచి విరాళాలు సేకరించడానికి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆయన కోరారు. బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శిక్షకులు రామారావు షేక్ అలీమ్ అబ్రహం పలు యాజమాన్య కమిటీ చైర్మన్లు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో దావుపల్లి టు ఎర్రగొండపాలెం హైవే రోడ్డుకి మైసమ్మ గుడిదగ్గర శంకుస్థాపన చేశారు. అనంతరం వజ్రాలపాడు గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేసి హనుమాపురం, రామచంద్రాపురం తండా, శిరిగిరిపాడు గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించారు. తదుపరి ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన సభలో పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఐ.టి.డి.ఏ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఉప్పలపాడు మరియు మండాది గ్రామాలలోని వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు.



ఈ కార్యక్రమాలలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్, టిడిపి నాయకులు కుర్రి శివారెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులను శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆదుకోవడం అభినందనీయం..

### - ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ, మేజర్ న్యూస్ :**

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుని, ఇల్లు కట్టించి ఇచ్చిన శాంతి ఆశ్రమ ట్రస్ట్ ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు గారు అభినందించారు. వినుకొండ మండలం విఠం రాజు పల్లి ఎస్సీ కాలనీలో హిమాలయ గురువుల ఆశీస్సులతో శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు అగ్ని బాధ్యత పేదల గృహాలను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ప్రారంభించారు. గత ఏడాది మే నెలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సమావేశానికి ఎస్సీ కాలనీలోని పాలేటి శోభన్ బాబు, చిరంజీవి, మరియదాసు ఇల్లు దగ్ధం కాగా బాధితులు హిమాలయ గురూజీని ఆశ్రయించడంతో వారి శిష్య బృందం సహకారంతో అగ్ని బాధితులకు ఇల్లు నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుండి అగ్ని బాధిత కుటుంబాలను ఆదుకొని పక్కా గృహాలు నిర్మాణం చేపటట్టి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాదిత కుటుంబాలను ఆదుకోకుండా అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నాగ శ్రీను రాయల్, శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు కనిగండ్ల అనంత కోటేశ్వరరావు పెండ్యాల పుల్లారావు డాల్ మిల్ ప్రెసిడెంట్ రామడుగు కోటేశ్వరరావు పెండ్యాల సురేష్ పెండ్యాల మోహన్ రావు ముని రెడ్డి నల్లూరి శంకర్ మాదాల నాగేంద్ర కుమార్ కొప్పురావూరి సుధాకర్ బ్రహ్మం డాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జీవితకాలం తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్న ఫర్టిలైజర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు

**వినుకొండ, మేజర్ న్యూస్**



వినుకొండ నియోజకవర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ గౌరవ అధ్యక్షులు పేరూరు పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాసరగడ్డ గోవిందరాజులు లక్ష రూపాయలు కట్టి జీవితకాల తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసు కున్నందుకు వారిని ఘనంగా సత్కరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, విను కొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు.

# రోడ్డెక్కిన మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతులు

### రెండు దశాబ్దాలు అయిన ఫ్యాక్టరీ నిర్మించలేదు

### ఇంకా భూమిని కొనుగోలు చేయాలి మై హోమ్ యాజమాన్యం

### రోడ్డెక్కి అన్నదాతల నిరసన మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:**



దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామాల్లో 18 సంవత్సరాల క్రితం మై హోమ్ సిమెంట్ యాజమాన్యం వారు మీ గ్రామంలో ఫ్యాక్టరీ నిర్మిస్తాం ప్రతి ఇంటికి పొలాలు ఇచ్చిన రైతులకు ఉద్యోగం కల్పిస్తాం అంతేకాకుండా మీ గ్రామానికి హాస్పటల్ పిల్లలు చదువుకొనటానికి పాఠశాల నిర్మిస్తామని నమ్మబలికి రైతుల దగ్గర అతి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేశారు. దాదాపు 1300 ఎకరాలను 50 వేల నుండి 5 లక్షల వరకు కొనుగోలు చేశారు. ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా కనీసం పునాది రాయి కూడా వేయలేదు. అందుకే గ్రామంలోని రైతులు ఉద్యమ బాట పట్టారు రోడ్ ఎక్కారు. స్థానిక నారాయణపురం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీని చేపట్టారు. అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలిపి అమ్మింది మాకు ఏదో అప్పులై డబ్బులు అవసరమై అమ్మ లేదు అంతకుముందు దుర్గా సిమెంట్ స్ వారికి మా భూములు ఇచ్చాం కానీ ఆ ఫ్యాక్టరీ వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం ఒక సంవత్సరం ఫ్యాక్టరీ ఆడితే రెండు సంవత్సరాలు మూతపడుతుంది మై హోమ్ వారన్న ఫ్యాక్టరీ నిర్మిస్తే మా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని




తాసిల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించారు. తాసిల్దార్ కుటుంబరావుకు వినతి పత్రాన్ని అందించి ఫ్యాక్టరీ ఎప్పుడు నిర్మిస్తారు మాకు చెప్పాలని లేనిపక్షంలో మళ్లీ రోడ్డు ఎక్కుతామని మై హోమ్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. హైదరాబాదులో కూర్చున్న మై హోమ్ పెద్దలు గ్రామానికి వచ్చి రైతులతో మాట్లాడాలని డిమాండ్ చేశారు

**దమ్మాలపాటి రామకృష్ణ రైతు**

మాకు పది సంవత్సరాలు వయసు ఉన్నప్పుడు మా నాన్న మై హోమ్ యాజమాన్యానికి భూములు అమ్మారని అప్పుడు మా నాన్నను ఎందుకు నాన్న పండే పొలాలను అమ్ముతున్నావు అని అడగగా రేపు ఫ్యాక్టరీ నిర్మిస్తే నీకు ఉద్యోగాలు వస్తాయి మీ భవిష్యత్తు బాగుంటుంది అని సమాధానం చెప్పారు కానీ మాకు పొలము పోయింది ఉద్యోగం రాలేదు. పనుల కోసం వేరే ఊర్లకు వలస వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని వాపోయారు.

**రోళ్ల కోటేశ్వరరావు రైతు మాట్లాడుతూ**

మై హోమ్ యాజమాన్యానికి మేము భూములు ఇచ్చాము కానీ రెండు దశాబ్దాలు అవుతున్న వారు ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదు మీరు బీడు భూములుగా పెట్టిన పొలాలను మేము బాగు చేసుకుని పంటలు వేసుకుంటాం మీరు ఫ్యాక్టరీ నిర్మించేటప్పుడు మళ్లీ మీ పొలాలను మీకు ఇస్తాం అని అన్నారు

**తాసిల్దార్ కుటుంబరావు వివరణ**

మై హోమ్ సిమెంట్స్‌కు భూములు ఇచ్చిన రైతులు తాసిల్దార్ కుటుంబరావుకు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపాధి కల్పిస్తామని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెప్పిన మాట వాస్తవమేనని అన్నారు కంపెనీ యాజమాన్యులకు సమాచారం అందించా మని వారిని కూడా పిలిపించి రైతుల సమక్షంలో మాట్లాడి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోలా నవజ్యోతి రమణారెడ్డి, రైతులు పల్లపాటి మంగయ్య, గామాలపాడు మాజీ ఎంపీటీసీ బొమ్మ కోటేశ్వరరావు, సంకురాత్రి ఏడుకొండలు పోలే సుధీర్, పోలే రవి, పత్రా మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

# 17 నుండి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌లపై స్పెషల్ డ్రైవ్

**ట్రేడ్ లైసెన్స్ లపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వండి**

**విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సస్పెండ్ చేస్తాం**

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో 10వ తేదీలోపు శానిటరీ డివిజన్ల వారీగా ట్రేడ్ లైసెన్స్ లపై ఇన్స్పెక్టర్లు సమగ్ర నివేదిక ఇవ్వాలని, 17 నుండి డి,ఓ ట్రేడ్ లైసెన్స్ లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సామవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులతో ట్రేడ్ లైసెన్స్ లు, పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఉండాల్సిన సంఖ్య కన్నా తక్కువగా ఉన్నాయని, నూతనంగా శానిటరీ డివిజన్ల పునర్విభజన చేసినందున ఇన్స్పెక్టర్లు తమ డివిజన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ లు, రెన్యువల్ చేసుకున్నవి, నూతనంగా తీసుకోవాల్సి ఉండి తీసుకోకుండా ఉన్న వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని, నగరంలోని కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే నగరంలో పారిశుధ్య విభాగ పనితీరులో మార్పు రావాలని, 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్పెషల్ శానిటేషన్ వీక్ గా రోడ్ల మీద వ్యర్థాలు, డెబ్రిస్ తొలగించాలన్నరు. ఇప్పటికే నూతనంగా డంపర్ బిన్లను, పుష్ కాట్స్ ని అందించామని, డివిజన్ల వారీగా అవసరం మేరకు అదనపు ట్రాక్టర్లను కూడా ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చామన్నారు. 802 మైక్రో ప్యాకేట్స్ వారీగా మెరుగైన పారిశుధ్యం కోసం కృషి చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సూపర్వైజర్ల పేరుతో ఏ ఒక్క ప్రజారోగ్య కార్మికుడు ఉండడానికి వీలులేదన్నారు. ప్రజారోగ్య విభాగం నుండి అందించే సేవలు నిర్దేశిత గడువులోగా అందించాలని, శానిటరీ సూపర్వైజర్లు గడువులోగా అందించని సిబ్బంది, ఇన్స్పెక్టర్ల పై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ నెల 10 నాటికి నగరంలో రోడ్ల మీద ఆవులు, ఎద్దులు ఉండడానికి వీలు లేదని, వాటిని పట్టుకొని జిఎంసి గోశాలకు తరలించాలన్నారు. డివిజన్ల వారీగా కార్మికుల హాజరు, లీవుల రిజిస్టర్లు మెయిన్టైన్ చేయాలని, సెలవు చీటీ ఇచ్చిన తర్వాతనే సెలవు మంజూరు చేయాలన్నారు. ఎంహెచ్ఓ, సిఎంహెచ్ఓ ప్రజారోగ్య విభాగ పనితీరును ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనితీరు మెరుగయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

సమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ శోభారాణి, డాక్టర్ పిజె అమృతం, ఎంహెచ్ఓ రవిబాబు, బయాలజిస్ట్ మధుసూదన్, ఏ ఎంహెచ్ఓలు ఆనందకుమార్, రాంబాబు, శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిఎంసిలో పట్టణ ప్రణాళిక ఓపెన్ ఫోరం

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక అంశాలపై అర్జీలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి ఓపెన్ ఫోరం నిర్వహించబడునని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు, లైసెన్స్ ఇంజినీర్లు, తమ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఫోరంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేటి నుండి మహిళా కానిస్టేబుల్ అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షలు

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరు మేజర్ న్యూస్ :**

పోలీస్ పరేడ్ మైదానంలో రేపటి నుండి మూడు రోజులపాటు అనగా జనవరి 3వ తేదీ, 4వ తేదీ నుండి 6వ తేదీన జరగనున్న మహిళ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షల నిమిత్తం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. 3వ తేది 530 మందికి, 4వ తేదీ 535 మందికి, 6వ తేదీ 536 మందికి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రేపటి నుండి మూడు రోజుల పాటు మహిళా కానిస్టేబుల్ అభ్యర్థుకు దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది కావున పురుష అభ్యర్థులకు ఈనెల ఏడవ తేదీ నుండి యధావిధిగా దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించబడతాయని, ఈ విషయాన్ని పురుష అభ్యర్థులు గమనించాలని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.



# హెల్మెట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు

**తలకు బలమైన గాయాలు తగలకుండా ప్రాణాలు కాపాడటంలో హెల్మెట్ పాత్ర ముఖ్యమైనది**

**చిన్నచిన్న కారణాలు చూపించి హెల్మెట్ ధరించకుండా పక్కన పెట్టడం సరైన కారణం కాదు**

**మద్యం సేవించి వాహనం నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**

**పెదకాకాని సిఐ నారాయణ స్వామి**

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని పెదకాకాని సిఐ టి పి. నారాయణస్వామి వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. పెదకాకాని వై జంక్షన్ వద్ద వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. వై జంక్షన్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని. ఈ సందర్భంగా పెదకాకాని సీఐ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తలకు బలమైన గాయం తగలడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించడం జరుగుతుందని అన్నారు. దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. చిన్నచిన్న ఇబ్బందులను చూపి హెల్మెట్ ధరించడం పక్కన పెట్టడం సరైన కారణం కాదని ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, తలకు బలమైన గాయాలు తగలకుండా ప్రాణాలు కాపాడటంలో హెల్మెట్ పాత్ర ముఖ్యమైనదని అది తెలుసుకొని



ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులకు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, అదేవిధంగా, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్లు వాహనాలు నడిపితే, వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెదకాకాని ఎస్సై మిరాజ్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన విజ్ఞాన్స్ విద్యార్థులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన 38వ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఇంటర్%-%యూనివర్సిటీ సౌత్ జోన్ ఫెస్టివల్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేశారు. అభినందన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాలుగు రోజులు పాటు నిర్వహించిన 38వ ఏఐయూ ఇంటర్%-%యూనివర్సిటీ సౌత్ జోన్ ఫెస్టివల్‌లో తమ విద్యార్థులు పాల్గొని మొత్తం 12 బహుమతులను సాధించారని వెల్లడించారు. వెస్ట్రన్ ఇన్‌స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్ ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ, వెస్ట్రన్ వోకల్ సోలో, ఎలక్యూషన్, స్కిట్, మైమ్, ఫోక్ ఆర్కెస్ట్రా, డిబేట్, కార్టూనింగ్, రంగోలి విభాగాల్లో సత్తాచాటి బహుమతులు గెలుపొందారని తెలియజేసారు. వెస్ట్రన్ ఇన్‌స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్ ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ విభాగాల్లో అద్భుత ప్రదర్శనలతో అదరగొట్టిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యారని వెల్లడించారు. వీరికి నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో మార్చి 3 నుంచి 7వ తారీఖు మధ్యలో జాతీయస్థాయి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, మెంటర్‌లు అభినందించారు.

## బాపూజీ విద్యాలయంలో ధనుర్మాస మహోత్సవాలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం ఆత్మకూరు లోని బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాలలో 18వ రోజు గురువారం 18వ పాశురాన్ని స్వామి వారు వివరించారు. అనంతరం గోదాఅమ్మవారికి అష్టోత్తరం, తీర్థప్రసాద గోష్టి, మంగళ శాసనముతో ఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, గుంటూరు, సుమారు 5 ప్రాంతాల నుంచి సుమారు 150 మంది భక్తులు గోదా అమ్మవారికి సారె ను సమర్పించారు. తదుపరి చిన్న జీయర్ స్వామి సారె ను సమర్పించిన వారికి మంగళశాసనం అందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కూచిపూడి నృత్యాలు భక్తులను కనువిందు చేశాయి. ధనుర్మాస కార్యక్రమంలో మైహోం గ్రూప్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి (కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

పి.అమర్
దాచేపల్లి రిపోర్టర్
సెల్ : 9985646999

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300